RNI No: 2011 / 39606

# పబ్లిక్ టుడే

దిన పత్రిక

కడప / అన్నమయ్య

సంపుటి: 2 సంచిక: 315 గురువారం 15 జనవరి 2026

పబ్లిషర్: రాజారెడ్డి - కసవనూరు, వెదురుకుప్పం మండలం, చిత్తూరు జిల్లా



## ఉత్సాహంగా భోగి పండుగ

### పులివెందులలోని స్వగృహం ముందు భోగి మంటలు వేసిన ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి

### ప్రజలకు వైసిపి కార్యకర్తలకు భోగి, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ

పులివెందుల (పబ్లిక్ టుడే): పులివెందుల పట్టణంలోని ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి స్వగృహం వద్ద స్థానిక నాయకులతో కలసి బోగి పండుగను ఘనంగా నిర్వహించారు. బుధవారం స్థానిక నాయకులు, కార్య కర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్న ఈ కార్యక్రమంలో సంప్రదాయ బద్ధంగా బోగి మంటలు ఏర్పాటు చేసి పండుగ వాతావరణాన్ని సృష్టించారు. ఈ బోగి మంటలలోనే ప్రభుత్వ మెడికల్ కాలేజీలను పి పి పి విధానంలోనికి తీసుకుపోయే జీవో ప్రతులను వేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి మాట్లాడుతూ బోగి, సంక్రాంతి పండుగలు రైతుల కష్టానికి గుర్తుగా నిలిచే పర్వదినాలని తెలిపారు. గ్రామీణ సంస్కృతి, కుటుంబ అనుబంధాలను బలపరచే ఈ పండుగలు ప్రతి ఒక్కరి జీవితాల్లో ఆనందం, ఆరోగ్యం, శాంతి తీసుకురావాలని ఆకాంక్షించారు. అలాగే ప్రజలంతా ఐక్యతతో, సమైక్యతతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక నాయకులు, కార్యకర్తలు ఎంపీ కి శుభాకాంక్షలు తెలుపు తూ పండుగ వేడుకల్లో భాగస్వాములయ్యారు. ఈ కార్యక్ర మంలో స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### శ్రీ రంగనాథ స్వామి ఆలయంలో

## వైభవంగా శ్రీకృష్ణ గోదాదేవి కళ్యాణం

పులివెందుల (పబ్లిక్ టుడే): పులివెందుల పట్టణంలోని పురాతనమైనటువంటి శ్రీ రంగనాథ స్వామి ఆలయంలో భోగి పండుగన సందర్భంగా శ్రీకృష్ణ గోదాదేవిల కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు రాజేష్ శర్మ నాగేంద్ర శర్మల ఆధ్వర్యంలో ఈ కళ్యాణాన్ని నిర్వహించారు. కళ్యాణంలో ఉపాధ్యాయులు శ్రీనివాసులు, లెక్చరర్ వెంకటరామిరెడ్డి దంపతులు ఉబయదారులుగా పాల్గొన్నారు. అంతకుముందు భోగి పండుగను పురస్కరించుకొని ఆలయంలో భోగి మంటలను ఈవో కె.వి.రమణ ఆధ్వర్యంలో ఉదయం వేయడం జరిగింది స్వామివారికి ప్రత్యేక అభిషేకం పూజలు నిర్వహించారు అనంతరం కల్యాణ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కళ్యాణ కార్యక్రమంలో శ్రీ రంగనాథ స్వామి శాశ్వత ఉభయ దారులు చల్లా వంశీయులు శ్రీ గోదామాత



విగ్రహ దాతలు కట్టకింది పల్లె ఆదినారాయణ, భక్తవత్సలం నాయుడు చల్లా చంద్రశేఖర్ నాయుడు,అలాగే నూలు పూజ ఉత్సవ ఉభయ దారులు నారాయణ, అంకా **(మిగతా 2వ పేజీలో)**

## 16న శ్రీవారి పార్వేట ఉత్సవం

తిరుమల, జనవరి 14 (పబ్లిక్ టుడే): శ్రీవేంకటేశ్వర స్వామివారి పార్వేట ఉత్సవం మకర సంక్రాంతి పర్వదినం మరుసటిరోజున కనుమ పండుగనాడైన జనవరి 16న అత్యంత ఘనంగా జరగనుంది. అదేరోజున గోదాపరిణయోత్సవం విశేషంగా నిర్వహిస్తారు.

గోదాపరిణయోత్సవం సందర్భంగా ఉదయం 5.30 నుండి 6.30 గంటలకు ఆండాళ్ అమ్మవారి మాలలను పెద్ద జీయ్యరా స్వామి మఠం నుండి ఆలయ నాలుగు మాడ వీధులలో ఊరేగింపుగా శ్రీవారి ఆలయానికి తీసుకువెళ్ళి స్వామివారికి సమర్పిస్తారు. అనంతరం మధ్యాహ్నం 1 గంటకు శ్రీ మలయప్పస్వామివారు, శ్రీ కృష్ణస్వామివారు పార్వేట మండపానికి వేంచేపు చేస్తారు. అక్కడ అస్థానం, పారువేట కార్యక్రమాలు నిర్వహిస్తారు. అనంతరం స్వామివారు ఆలయానికి చేరుకుంటారు. ఈ ఉత్సవాల కారణంగా జనవరి 16న శ్రీవారి ఆలయంలో నిర్వహించే కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలను టీటీడీ రద్దు చేసింది.

### 16న గోపూజ

తిరుపతి శ్రీ వేంకటేశ్వర గోసంరక్షణ శాలలో 16వ తేదీ కనుమ పండుగ సందర్భంగా గోపూజ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఉదయం 5 గం.ల నుండి 10.30 గం.ల వరకు శ్రీ వేణుగోపాల **(మిగతా 2వ పేజీలో)**

## గండికోట ఉత్సవాల్లో హీరో కిరణ్ అబ్బవరం సందడి



# చెన్నూరులో వైభవంగా భోగి పండుగ

చెన్నూరు: జనవరి 14: పబ్లిక్ టుడే: ప్రతి ఏడాది సంప్రదాయ బద్ధంగా జరుపుకునే సంక్రాంతి పండుగలో భాగంగా బుధవారం రోజు భోగి పండుగను మండల వ్యాప్తంగా ఎంతో వైభవంగా జరుపుకున్నారు. ఈ పండుగ రోజున పాత వాటిని త్యజించి ,కొత్త వాటిని స్వీకరించడానికి సూచికగా చెప్పుకోవచ్చు. తెల్లవారుజాము నుంచి భోగి మంటలు వేసుకొని పనికిరాని వస్తువులను మంటలలో వేసి కాల్చివేయడం, చిన్న పిల్లల తలపై భోగి పండ్లు (బోడికలు) పోయడం వంటి ఆచారాలతో వచ్చిన బంధువుల సమూహాలతో ఎంతో ఆనందోత్సాహాల మధ్య భోగి పండుగను జరుపుకున్నారు. ఈ పద్ధతులన్నీ ఆరోగ్య, ఆధ్యాత్మిక ప్రయోజనాలకు కలిగిన ఉంటాయని దీంతో పాటు ఇంద్రుడిని పూజించి ఉత్తరాయన పుణ్యకాలానికి స్వాగతం పలుకుతుందని పురాణాల ద్వారా తెలియవస్తుంది. అలాగే పెద్ద పెద్ద ముగ్గులతో రంగవల్లికలు వేసి అందులో గొబ్బెమ్మలను పెట్టి,గోమాతను పూజించి పితృ దోషాలు తొలగిస్తున్నాయని,ఈ విధంగా ఆరోగ్యం ఐశ్వర్యం పొందుతామని నమ్ముతారు. ఈ విధంగా భోగి పండుగను ఆరోగ్యం సంపద సంతోషాల కలయికగా సంప్రదాయాలను, ప్రకృతిని గౌరవించే విధంగా



పండుగను జరుపుకోవడం విశేషంగా చెప్పుకోవచ్చు.సాంకేతిక పరంగా ఎంతో పరిజ్ఞానం సంపాదించుకున్న ఈ రోజుల్లో కూడా పెద్దవారి సంప్రదాయాలకు అనవాలుగా నేటి యువతి యువకులు కూడా సంక్రాంతి పండుగను ఉదాహరణగా చూపించి సంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా చూపించి వారి వారికి తగిన విధంగా వేషధారణలో కానీ సంప్రదాయాల ప్రకారం ముగ్గులు పోటీలు గాని జరపడం చెప్పుకోదగ్గ విషయము.పెద్దపెద్ద నగరాల్లో ఉద్యోగాలు చేస్తూ సంక్రాంతి పండుగ పెద్ద పండుగగా భావించి వారి వారి కుటుంబాలతో ఎన్నో వియ ప్రయాసలకు ఓర్చుకొని ఇల్లు చేరుకొని ఇక్కడ ఈ గ్రామాలకు తగిన విధంగా సంప్రదాయబద్ధంగా అన్ని పద్ధతులలోబంధువులు, అన్నతమ్ములు, స్నేహితుల,ఆత్మీయులతో కలిసి పండుగ చేసుకోవడంలో ఉండే ఆనందం వేరే విధంగా ఉంటుందని వారు పండుగను జరుపుకోవడం ఆనందోత్సవాలను పొందడంసంక్రాంతి పండుగకు తార్కానంగా చెప్పుకోవచ్చు.

## వైభవంగా శ్రీకృష్ణ గోదాదేవి కళ్యాణం

**(1వ పేజీ తరువాయి)**లమ్మ దేవస్థానం చైర్మన్ తిరుమల శెట్టి నాగేంద్రప్రసాద్ దంపతులు, శ్రీ రంగనాథ ట్రస్ట్ తరపున సీఈఓ అల్లం రంగనాయకులు రాయల్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమానికి మహిళలు పెద్ద సంఖ్యల హాజరయ్యారు. అనంతరం అన్న ప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు.

30 రోజులు పాటు గీతా పారాయణం గోదా దేవి పాశురాల ఆలాపన శ్రీ రంగనాథ స్వామి ఆలయంలో ధనుర్మాసాన్ని పురస్కరించుకొని పట్టణానికి చెందినటువంటి రిటైర్డ్ లెక్చరర్ నాగమల్లారెడ్డి పార్వతి దంపతుల ఆధ్వర్యంలో వారి బృందం 30 రోజులపాటు భగవద్గీత పారాయణము, గోదాదేవి పాశురాల ఆలాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. బుధవారం చివరి రోజు వారు ఈ కార్యక్రమాన్ని ఎంతో ఘనంగా నిర్వహించారు.



## గండికోట ఉత్సవాల్లో హీరో కిరణ్ అబ్బవరం సందడి

పబ్లిక్ టుడే రాయచోటి: జనవరి 14: గండికోట ఉత్సవాలలో సినీ నటుడు, రాయచోటి వాసి కిరణ్ అబ్బవరం ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఉత్సవాలకు హాజరైన ఆయన యువతతో కలిసి ఫొటోలు దిగుతూ సందడి చేశారు. తనను ఈ ఉత్సవాలకు ఆహ్వానించిన జిల్లా కలెక్టర్‌కు కిరణ్ అబ్బవరం ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 20 నుంచి 25 ఏళ్ల యువత ఆలోచనా విధానం కేవలం సంపాదించాం, ఎంజాయ్ చేశాం అన్న చిన్నపాటి సంతోషాలకు మాత్రమే పరిమితమవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. జీవితం అలా కాదని, కెరీర్ పరంగా సుస్థిరమైన స్థానం సంపాదించుకునే దిశగా యువత ఆలోచించాలని సూచించారు.



## 16న శ్రీవారి పార్వేట ఉత్సవం

**(1వ పేజీ తరువాయి)** స్వామి వారికి అభిషేకం, పూజ, హారతి కార్యక్రమం జరుగనుంది. ఉదయం 10.30 గం.ల నుండి 11.15 గం.ల వరకు గోపూజ, కటమ, అశ్వ, వృషభ, గజ పూజ జరుగనుంది. తదుపరి 11.15 గం.లకు దాస సాహిత్య ప్రాజెక్టు కళాకారులతో భజన, కోలాటాలు, అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులతో సంకీర్తన కార్యక్రమాలు నిర్వహిస్తారు. మధ్యాహ్నం 12 గంటల నుండి శ్రీవేణుగోపాలస్వామివారి దర్శనం, ప్రసాదం పంపిణీ చేస్తారు. గోపూజ మహోత్సవం రోజున గోవులకు బెల్లం, బియ్యం, గ్రాసం భక్తులు స్వయంగా తినిపించే అవకాశాన్ని టీటీడీ కల్పిస్తోంది. ఈ సదవకాశాన్ని భక్తులు. సద్వినియోగం చేసుకొని గోమాత, స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

# నిస్వార్ధ ప్రజాసేవకుడు కమ్మల రఘు

మదనపల్లె పబ్లిక్ టుడే న్యూస్: రాజకీయాలలో నిస్వార్ధమైన ప్రజాసేవకుడు కమ్మల రఘు అని టిడిపి రాష్ట్ర తెలుగు యువత అధ్యక్షుడు శ్రీరామ్ చినబాబు ప్రశంసించారు. బుధవారం టిడిపి యువ నాయకుడు కమ్మల రఘు పుట్టినరోజు వేడుకలు చంద్రాకాలనీలోని ఆయన స్వగృహంలో పండుగ వాతావరణంలో ఘనంగా జరిగాయి. మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్ అనుచరుడిగా పార్టీ బలోపేతానికి ఎంతో కృషి చేసిన రఘు కు శ్రీరామ్ చినబాబుతో పాటు పాలయేకరి సంఘం నాయకులు యాలగిరి దొరస్వామి నాయుడు, రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ దేవరింటి శ్రీనివాసులు, రాష్ట్ర బీసీ ప్రధాన కార్యదర్శి మేకల రెడ్డిశేఖర్ మదనపల్లి నియోజకవర్గ ఐటిడిపి అధ్యక్షులు కాశీ శ్రీరామ్ వాల్మీకి, రాష్ట్ర నాయీ బ్రాహ్మణ నాయకులు మంగళ ప్రభాకర్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ సుబ్రహ్మణ్యం రెడ్డి,



తెలుగుయువత నాయకులు ప్రకాష్ నాయుడు, మైనారిటీ నాయకులు షేక్ సికిందర్ బాషా, తెలుగుదేశం సీనియర్ నాయకులు పసుపులేటి శ్రీనివాసులు,లైఫ్ కేర్ రాజశేఖర్, బంధుమిత్రులు,స్నేహితులు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని కమ్మల రఘు ను శాలువా, పూలమాలలతో సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కార్యకర్తగా రఘు పార్టీ పటిష్టతకు ఎంతోఅబశ్రీశ్రీ కృషి చేశారన్నారు. అనతి కాలంలోనే యువ నాయకుడిగా ఎదిగి తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారన్నారు. పార్టీ కార్యకర్తలకు, ప్రజలకు కష్టమొస్తే క్షణం ఆలోచించకుండా వారికి అండగా నిలుస్తున్నాడని కొనియాడారు. తెలుగుదేశం పార్టీ కార్యక్రమాలను చురుకుగా నిర్వహిస్తూ తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారన్నారు. అందరిని చిరునవ్వుతో పలకరించే మనస్తత్వం, తనతోపాటు తన చుట్టూ ఉన్నవారు బాగుండాలనే సంకల్పంతో ముందుకు సాగుతున్న కమ్మల రఘు ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, భవిష్యత్తులో రాజకీయంగా ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు.ఆయన జన్మదిన వేడుకలలో పలువురు నాయకులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## శ్రీజ డెయిరీ ఆధ్వర్యంలో రంగవల్లులతో పులకించిన రెడ్డికోట



తంబళ్లపల్లె జనవరి 14 పబ్లిక్ టుడే : మన హిందూ సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబిస్తూ శ్రీజ మహిళా ప్రొడ్యూసర్స్ కంపెనీ ఆధ్వర్యంలో రెడ్డికోటలో మహిళలకు ముగ్గుల పోటీ నిర్వహించడంతో స్థానిక ప్రజలు పులకించి పోయారు. బుధవారం భోగి పండుగ సందర్భంగా తురకపల్లి క్లస్టర్ పరిధిలోని రెడ్డి కోట డైరీ ప్రాంగణంలో డైరీ మహిళా చైర్మన్ శ్రీదేవి సారధ్యంలో మహిళల రంగవల్లుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దఎత్తున మహిళలు ముగ్గుల పోటీల్లో పాల్గొని మన సంస్కృతి సాంప్రదాయ కోలాటాలు వేసి అలరించారు. ఈ సందర్భంగా చైర్మన్ శ్రీదేవి మాట్లాడుతూ మన హిందూ పండగలు మన సంస్కృతికి నిలువుటద్దమని వాటిని కొనసాగించి నేటి ఆధునిక సమాజానికి స్ఫూర్తి నివ్వాలన్నారు. సంక్రాంతి పండుగ వేళ పచ్చటి గ్రామ సీమల్లో ప్రకృతి వ్యవసాయతో పాడి పంటలు అభివృద్ధి చెంది పల్లె సీమల లోగిళ్లు సంక్రాంతి సంబరాలతో కళకళ లాడాలన్నారు. అనంతరం ముగ్గుల పోటీలో ప్రతిభ కనబరిచిన మహిళలకు చైర్మన్ తో పాటు డైరెక్టర్ చంద్రకళలు మొదటి, ద్వితీయ బహుమతులుగా చీరలు, బ్యాగులు అందజేశారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ మేనేజర్ మధుసూదన్, ఏరియా మేనేజర్ ఎర్రి స్వామి, శ్రీజ డైరీ ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో మహిళలు, ప్రజలు సంక్రాంతి సంబరాల్లో పాల్గొన్నారు.



## భోగితో ప్రారంభమైన సంక్రాంతి పండుగ

పుంగనూరు, జనవరి 14 పబ్లిక్ టుడే: గ్రామీణ ప్రాంతాలలో ఎంతో సందడిగా నిర్వహించే సంక్రాంతి పండుగకు పట్టణ, గ్రామీణ వాసులు కలిసి బుధవారం వేకువజామున ప్రతి ఇంటి ముందు భోగి మంటలు వేశారు. ఇంటి ముందు పేడతో అలికి గొబ్బెమ్మలు పెట్టి పూజలు చేశారు. మూడు రోజుల పాటు కనుమ, సంక్రాంతి పండగులను గ్రామీణ ప్రాంతాలలో వైభవంగా నిర్వహిస్తారు. అలాగే గురువారం సంక్రాంతి పండుగ రోజున పశువులను కడిగి, వాటికి పూలు, బెలూన్లు కట్టి ,రంగులు వేసి అలంకరిస్తారు. కాటమరాజు గుడి వద్దకు తీసుకెళ్లి చిట్లాకుప్పలు వెలిగించి, పశువులకు దిష్టిదోషం తొలగించేలా పూజలు చేస్తారు. అలాగే భోగి పండుగను పురస్కరించుకుని పితృదేవతలకు తర్పణాలు వదలడం, పొలాల్లోకి వెళ్లి భూమికి, పంటలకు పూజలు చేయడం, గంగిరెద్దుల వేషధారణలో పశువులను గ్రామాల్లోకి తీసుకెళ్లి భిక్షాటనలు చేయడం ఆనవాయితీగా వస్తోంది. ఇందుకోసం పట్టణాల్లోని బంధుమిత్రులు వేలాది మంది గ్రామ ప్రాంతాలకు తరలివచ్చారు. ఈ సందర్భంగా పిండివంటలు, దోసెలు , మాంసాహార వంటలతో బంధుమిత్రులతో కలిసి విందుభోజనాలు నిర్వహించారు. సంక్రాంతి పండుగ సందర్భంగా పట్టణ వాసులంత గ్రామాలకు తరలివెళ్లడంతో గ్రామాల్లో సందడి నెలకొంది.

## జూదరుల అరెస్ట్.. రూ.30750 స్వాధీనం

ములకలచెరువు, ములకలచెరువు పబ్లిక్ టుడే : స్థానిక కనుగొండ్రాయి స్వామి ఆలయం సమీపంలో బుధవారం కోడి పందాలు, పేకాట ఆడు తున్నట్లు పోలీసులకు సమాచారం రావడంతో ఎస్సై ప్రతాప్ తన సిబ్బందితో దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 28 మంది కోడి పందెం రాయుళ్ళ, మరియు పేకాట ఆడుతున్న వారిని పట్టుకొని స్థానిక పోలీస్ స్టేషన్కు తీసుకువచ్చారు. వారి వద్ద నుంచి30750 రూ. నగదును స్వాధీనం చేసుకున్నారు. అంతేకాకుండా 12 పందెం కోళ్ళు, ఎనిమిది ద్విచక్ర వాహనాలు,24 నాలుగు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకొని వారిపై3 కోడి పందెం కేసులు1 పేకాట కేసు నమోదు చేసినట్లు ఎస్సై ప్రతాప్ తెలిపారు.



# సత్సంగ్ ఫౌండేషన్‌తో మీట్స్ అవగాహన ఒప్పందం

కురబలకోట జనవరి 14 పబ్లిక్ టుడే: సత్సంగ్ ఫౌండేషన్ చెందిన స్వస్థత హాస్పిటల్ తో మీట్స్ యూనివర్సిటీతో ఎం.ఓ.యు జరిగింది. బుధవారం కురబలకోట మండలం అంగళ్లు గ్రామానికి సమీపంలోని మీట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ లో జరిగిన కార్యక్రమంలో ప్రముఖ సామాజికవేత్త పద్మభూషణ్ అవార్డు గ్రహీత డాక్టర్ ముంతాజ్ ఆలీ చెందిన సత్సంగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలోని స్వస్థత హాస్పిటల్ యాజమాన్యంతో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్. డాక్టర్ సి. యువరాజు మాట్లాడుతూ మీట్స్ యూనివర్సిటీ కాలేజీ ప్రారంభం నుండి యూనివర్సిటీ స్థాయికి ఎదిగిన ప్రస్థానం గురించి తెలియజేశారు .యూనివర్సిటీ యాజమాన్యం విద్యార్థులకు అధ్యాపకులకు అందిస్తున్న నాన్ టీచింగ్ సిబ్బందికి




అందిస్తున్న మౌలిక వసతులు, విద్యార్థులకు ప్రముఖ సాఫ్ట్వేర్ కంపెనీలలో వారి పొందిన ఉద్యోగాల గురించి తెలిపారు. స్వస్థత హాస్పిటల్ డాక్టర్ ఆదర్శ రెడ్డి మాట్లాడుతూ సత్సంగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు గిరిజనులకు ఉచితంగా అందిస్తున్న విద్యా ,వైద్య సదుపాయాల గురించి తెలిపారు .అంతేకాకుండా సత్సంగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మదనపల్లి సమీపంలోని నక్కలదిన్నె వద్ద అధునాతన సౌకర్యముతో పేదల కోసం స్వస్థత హాస్పిటల్ నిర్మించామని ,ఈ హాస్పిటల్ లో డెంటల్ .,ఆర్థో ,, గైనిక్, ఆప్తమ ,న్యూరో వంటి జబ్బులకు ప్రముఖ పేరుందిన డాక్టర్స్ బృందం ఉందని పేదవారికి కేవలం బెడ్ ,ల్యాబ్ ఛార్జింగ్ తీసుకుంటూ ఉచిత వైద్య సేవలు అందిస్తున్నామని తెలిపారు .అదేవిధంగా కన్సల్టెన్సీ ఇస్తున్నామని తెలిపారు .మీట్స్ యూనివర్సిటీతో ఎం ఓ యు కుదుర్చుకోవడం గర్వించదగ్గ విషయం అన్నారు .ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ,ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రవికుమార్ ,రిజిస్టర్ డాక్టర్ ప్రదీప్ కుమార్ ,ఆర్ ఎం ఓ ,డాక్టర్ ఆదర్శ రెడ్డి, అడ్మిన్ కరుణాకర్ , తదితరులు పాల్గొన్నారు.

## బెంగళూరు బస్టాండ్ మార్చితే సహించం

### వైసిపి నాయకుల హెచ్చరిక

మదనపల్లి జనవరి 14 పబ్లిక్ టుడే : ప్రజలందరికీ సౌకర్యంగా ఉన్న బెంగళూరు బస్టాండ్ ను ఉన్నపలంగా మార్చితే సహించేది లేదంటూ వైసీపీ మహిళా నాయకురాలు మాజీ రాష్ట్ర ఖనిజ సంపద చైర్ పర్సన్, వైస్ చైర్మన్ నూర్ హాజం లు తెలిపారు. బుధవారం బెంగళూరు బస్టాండులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా పట్టణ నడిబొడ్డున ప్రయాణికులు ప్రజలకు సౌకర్యంగా ఉన్న బెంగళూరు బస్టాండ్ ను వోక్స్ బోర్డ్ స్థలాల్లోకి మార్చితే సహించేది లేదన్నారు. వక్స్ బోర్డ్ స్థలం ఎవరికి ఎలాంటి హక్కు లేదని మైనార్టీల మనోభావాలను దెబ్బతీసేందుకే



బెంగళూరు బస్టాండ్ ను కదిరి రోడ్డులో ఉన్న టిప్పు సుల్తాన్ కాంప్లెక్స్ వద్ద వక్స్ బోర్డ్ స్థలంలోకి మార్చేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిసిందన్నారు. బైపాస్ రోడ్డు ప్రాంతాల్లో ఉన్న ప్రభుత్వ స్థలాల్లో బస్టాండులు ఏర్పాటు చేయాలని కానీ వోక్స్ బోర్డ్ స్థలంలో బస్టాండ్ పెడితే ఉపేక్షించమన్నారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఫర్జానా రఫీ షబానా కరిముల్లా కాజా తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ టీచర్స్ యూనియన్ క్యాలెండర్ ప్రారంభం

మదనపల్లె, జనవరి 14 పబ్లిక్ టుడే : మదనపల్లె నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త నిస్సార అహ్మద్ తంబాలపల్లి మల్లయ్య కొండ మాజీ చైర్మన్, మునిసిపల్ చైర్ పర్సన్ మనుజా రెడ్డి కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతిలు బుధవారం వైయస్సార్ టీచర్స్ యూనియన్ 2026 నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసీపీ బలోపేతానికి టీచర్స్ యూనియన్ నాయకులు కృషి చేయాలన్నారు వైకాపా అధికారంలో ఉంటేనే అన్ని వర్గాల వారికి సమన్యాయం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో టీచర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పి రెడ్డప్ప రెడ్డి జనరల్ సెక్రటరీ డి మోహన్ రెడ్డి నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి నాగభూషణ్ రెడ్డి కరుణాకర్ రెడ్డి నాగరాజు మల్లికార్జున్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.






## సాంప్రదాయబద్ధంగా భోగి పండుగ

కురబలకోట జనవరి 14 పబ్లిక్ టుడే.కురబలకోట మండలంలో బుధవారం భోగి పండుగను సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. దీంతో సంక్రాంతి పండుగ ప్రారంభమైంది .ప్రజలు వీధుల్లో తెల్లవారుజామున భోగిమంటలు వేశారు. ఇంటి ఇల్లాది పాది స్నానాలు ఆచరించి ఇండ్ల ముందర కల్లాపి చల్లి రంగవల్లులతో ముగ్గులు వేసి గొబ్బెమ్మలను పూలతో అలంకరించి, ఇంటి లోగిళ్ళలు తోరణాలు పూలతో అలంకరం చారు. పట్టణాల్లో జీవనోపాధి నిమిత్తం వెళ్లిన వారందరూ సంక్రాంతి పండుగకు పల్లెలకు విచ్చేయడంతో నూతన తేజం , సందడితో నెలకొంది. యువత గాలిపటాలు వేయడం జరిగింది. మహిళలు గొబ్బెమ్మల ఆటపాటలతో ఆలరించాయి. తరాలు మారిన తరగని సాంప్రదాయం పల్లెల్లో కొట్టు కొచ్చినట్లుంది.

## ఎస్ఐ అన్సర్‌బాషాను కలిసిన చైర్మన్ అలీమ్‌బాషా

పుంగనూరు, జనవరి 14 పబ్లిక్ టుడే: నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన పట్టణ ఎస్ఐ అన్సర్‌బాషాను వైఎస్సార్‌సిపి మున్సిపల్ చైర్మన్ అలీమ్‌బాషా, మాజీ జిల్లా వక్ఫ్బోర్డు చైర్మన్ అమ్ము, అంజుమన్ ప్రెసిడెంట్ ఎంఎస్.సలీంలు కలిసి ఆయనను సన్మానించారు. పట్టణంలో శాంతిభద్రతలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ నాయకులు నజీర్, తాజ్, నూరుల్లా, ఆసిఫ్, ఇబ్రహిం తదితరులు పాల్గొన్నారు.

# వీధి వీధినా సంక్రాంతి సంబరాలు

## ముగ్గుల పోటీలు.. బహుమతుల ప్రదానం





చెన్నూరు: జనవరి 14: పబ్లిక్ టుడే: చెన్నూరు గ్రామంలో దాదాపు అన్ని వీధుల్లో భోగి పండుగను పురస్కరించుకుని యువతకు ఎంతో ఉత్సాహంగా ఉండడంలో భాగంగా ముఖ్యంగా మహిళలకు ముగ్గుల పోటీలు ఏర్పాటు చేశారు. ఇందులో ముఖ్యంగా చెన్నూర్ భవాని నగర్ లోని శ్రీరామ ఉత్సవ కమిటీ నిర్వాహకుల ఆధ్వర్యంలో మంగళవారం రోజు ముగ్గుల పోటీలు నిర్వహించారు. అందులో పాల్గొన్న మహిళలు వేసిన ముగ్గులలో సంక్రాంతి పండుగను తెలియజేస్తూ గుమ్మడికాయ, చెరుకుగడ ,కుండలు, ముగ్గు వేస్తున్న మహిళ ప్రతిబింబించే విధంగా సంక్రాంతి సంప్రదాయాలను విలువనిచ్చే విధంగా వేసిన మహిళలు వేసిన ముగ్గులను ఆయా కమిటీల నిర్వహణ ఆధ్వర్యంలో మార్కులు ఇచ్చి బహుమతులకు విజేతలను ఎంపిక చేశారు. ముగ్గుల పోటీలలో మహిళలు ఎంతో నైపుణ్యతతో సంప్రదాయాన్ని ప్రతిబించే విధంగా వేయడం విశేషంగా చెప్పుకోవచ్చు. కార్యనిర్వహకులు ఏర్పాటు చేసిన ముగ్గురు పోటీలలో సంక్రాంతి పండుగ ఆనవాళ్లు కనిపించే విధంగా ముగ్గుల ద్వారా చూపించిన వారిని ప్రతిమ బహుమతికి ఎంపిక చేయడం జరిగింది. వీరిలో భవాని నగర్ కు చెందినఅతికారి లీలా శ్రీ వైష్ణవి, నాయిని సుజాతలను మొదటి బహుమతి కింద ఎంపిక చేసి వారికి రైస్ కుక్కర్ ను మొదటి బహుమతిగా ప్రకటించారు. తర్వాతి ప్రాధాన్యతను బట్టి రెండు, మూడు బహుమతులు కూడా ప్రకటించడం జరిగింది.

# పులివెందులలో భీమవరం తరహాలో సంక్రాంతి సంబరాలు

## రాజకీయాలకు తావులేదు

## నియోజకవర్గ ఇన్చార్జి బీటెక్ రవి

పులివెందుల (పబ్లిక్ టుడే); పులివెందులలో ఉత్తరాంధ్ర ప్రాంతంలోని భీమవరం తరహాలో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు పులివెందుల నియోజకవర్గం ఇంచార్జ్ బీటెక్ రవి తెలిపారు. బుధవారం లింగాల మండలం దొండ్లవాగు గ్రామం పరిధిలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఏర్పాటు చేసిన బరి వద్ద మీడియాతో బీటెక్ రవి మాట్లాడుతూ మాట్లాడుతూ పులివెందుల నియోజకవర్గం లో సాంప్రదాయ క్రీడలు, గ్రామీణ పండుగ వాతావర ణంతో ప్రజలు ఆనందంగా సంక్రాంతి వేడుకలు జరుపుకుంటున్నారని అన్నారు. గతంలో పులివెందుల ప్రాంతానికి చెందిన ప్రజలు ఉత్తరాంధ్ర ప్రాంతాలకు, ముఖ్యంగా భీమవరం తదితర ప్రాంతాలకు బస్సులు, వాహనాల ద్వారా వెళ్లి అక్కడ జరిగే సంక్రాంతి కార్యక్రమాలు, సాంప్రదాయ క్రీడలు వీక్షించే వారని పేర్కొన్నారు. అలాంటి సంప్రదాయాలను ఇకపై మన ప్రాంతంలోనే కొనసాగించాలని ప్రజలు కోరిన మేరకు పులి వెందులలో సంక్రాంతి సంబరాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా పూర్తి బాధ్యతతో ఏర్పాట్లు చేస్తున్నామని, ప్రజలు ప్రశాంతంగా, ఆనందంగా పండుగ జరుపుకోవాలన్నదే తమ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. పులివెందుల ప్రజలు సంతోషంగా పండుగ జరుపు కోవడం కొంతమందికి నచ్చడం లేదని విమర్శించారు. సంక్రాంతి వంటి పండుగ సందర్భాలలో రాజకీయాలు చేయడం తగదని, ప్రజల ఆనందాన్ని అడ్డుకునే విధంగా ప్రకటనలు ఇవ్వడం సరికాదని అన్నారు. అందరూ రాజకీ యాలకు అతీతంగా పండు గను ఆనందంగా జరుపు కోవాలని ఆయన పిలుపునిచ్చారు.



# సంక్రాంతి పండుగతో ప్రతీ ఇల్లు సంతోషం, సౌభాగ్యాలతో కళకళలాడాలి

## పట్రా కులస్థులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన పట్రా ప్రగతి, సంక్షేమ సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ చల్లా సునీల్ కుమార్



పులివెందుల (పబ్లిక్ టుడే): ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తం గా ఉన్నటువంటి ప్రతి పట్రా కులస్థులకు అలాగే వైకాపా అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి,యువ నాయకులు కడప పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు ఆంధ్ర ప్రదేశ్ పట్రా ప్రగతి మరియు సంక్షేమ సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ, వైఎస్ఆర్సీపీ కడప జిల్లా యువజన విభాగం కార్యనిర్వాహక సభ్యులు,మేఘ కంపెనీ కడప జిల్లా మేనేజర్ చల్లా సునీల్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సంక్రాంతి పండుగ సందర్భంగా ఆంధ్ర ప్రదేశ్ పట్రా ప్రగతి మరియు సంక్షేమ సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ, వైఎస్ఆర్సీపీ కడప జిల్లా యువజన విభాగం కార్యనిర్వాహక సభ్యులు,మేఘ కంపెనీ కడప జిల్లా మేనేజర్ చల్లా సునీల్ కుమార్ మాట్లాడుతూ పట్రా సంఘం రాష్ట్ర గౌరవఅధ్యక్షులు ,అధ్యక్షులు ,అలాగే రాష్ట్ర సంఘం నాయకులకు, వివిధ జిల్లా సంఘాల నాయకులకు అలాగే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి నా అతి పెద్ద పట్రా కులస్థులకు బంధువులకు ప్రతి ఒక్కరికీ పేరు పేరున సంక్రాంతి శుభాకాంక్షలు అని,సంక్రాంతి అంటేనే అచ్చ తెలుగు పండుగని,గ్రామానికి నూతన శోభను తెచ్చే పర్వదినమని, మన సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే రోజని అన్నారు.అంతేకాక, పల్లెల పండుగ, రైతుల పండుగ అని,మన పాడిపంటల పండుగ, ప్రజలు తమ స్వగ్రామాలకు వెళ్లి, తమ కుటుంబ, సాంస్కృతిక మూలాలకు విలువుఇచ్చే పెద్ద పండుగని ,అలాగే మకర సంక్రాంతి కాంతులతో ప్రతీ ఇల్లు సతోషం సౌభాగ్యాలతో శోభాయమానంగా వెలుగొందాలని రాష్ట్ర పట్రా సంక్షేమ సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ,వైఎస్ఆర్సీపీ కడప జిల్లా యువజన విభాగం కార్యనిర్వాహక సభ్యులు,మేఘ కంపెనీ కడప జిల్లా మేనేజర్ చల్లా సునీల్ కుమార్ ఆకాంక్షించారు.రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి ప్రతి పట్రా కులస్థులకు పట్రా కుటుంబ సభ్యులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.అంతే కాకుండా కడప జిల్లా లోని రైతు సోదరులకు, వైఎస్ఆర్సీపీ నాయకులు కు కార్యకర్తలకు అందరికి సంక్రాంతి సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.

## మండల ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన వేముల ఎంపీపీ




పులివెందుల (పబ్లిక్ టుడే) జననేత సంక్షేమ పథకాల సృష్టికర్త మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి,యువ నేత ప్రియతమ నాయకులు కడప పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి,వేముల మండలం లోని,వైఎస్సార్సీపీ మండల కన్వీనర్, జెడ్పీటీసీ,సర్పంచ్ లకు,ఎంపీటీసీ లకు,మండల ప్రజలకు, మండల అధికారులకు, ప్రజాప్రతినిదులకు ఉద్యోగులకు వ్యాపారులకు మండల సిబ్బంది కి,వైఎస్సార్సీపీ నాయకులకు కార్యకర్తలకు ప్రతి ఒక్కరికీ బుధవారం సాయంకాలం వేముల ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంక్రాంతి సందర్భంగా వేముల ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ బుధవారం మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి భోగి మంటల వెచ్చటి వెలుగులు పరిపూర్ణమైన ఆరోగ్యాన్ని ప్రసాదించాలని, అలాగే మకర సంక్రాంతి కాంతులతో ప్రతీ ఇల్లు సంక్షేమ, సౌభాగ్యాలతో శోభాయమానంగా వెలుగొందాలని, కమ్మనైన కనుమ తో ఆనందంగా జరుపుకోవాలని వేముల ఎంపీపీ ఆకాంక్షించారు. మండల ప్రజలందరికీ సంక్రాంతి ,కనుమ శుభాకాంక్షలు తెలిపారు.

## మున్సిపల్ మేనేజర్‌గా రమణారెడ్డి

పుంగనూరు, జనవరి 14 పబ్లిక్ టుడే: మున్సిపాలిటిలోని వార్డు సచివాలయాల మేనేజర్‌గా వెంకట్రమణారెడ్డి ని నియమిస్తూ డిఎంఎ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. కాగా మున్సిపాలిటిలో సీనియర్ అసిస్టెంట్‌గా ఉన్న వెంకట్రమణారెడ్డికి మేనేజర్‌గా పదోన్నతి కల్పించి, పుంగనూరులో నియమించారు. ఈ మేరకు ఆయన పదవి బాధ్యతలు చేపట్టారు. వార్డు సచివాలయాల పర్యవేక్షణ బాధ్యతలను ఆయన నిర్వహించాల్సి ఉంది. ఈ సందర్భంగా మున్సిపల్ ఉద్యోగులు, సచివాలయ కార్యదర్శులు నూతన మేనేజర్‌ను కలసి శుభాకాంక్షలు తెలిపారు.





## వైభవంగా సీతారాముల ఊంజల సేవ

తిరుపతి, జనవరి 14 (పబ్లిక్ టుడే ) పవిత్రమైన ధనుర్మాసం చివరి రోజును పురస్కరించుకొని తిరుపతి బండ్ల వీధిలో వెలసిన రాముల వారి గుడి భజన మందిరం శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయంలో సీతారాముల ఊంజల సేవ కన్నుల పండుగ జరిగింది. నెలరోజుల పాటు స్థానికులు ప్రతిరోజు శ్రీరామచంద్ర మూర్తిని స్తుతిస్తూ భజన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు చివరి రోజు లక్ష్మీనారాయణ హార్డ్వేర్స్ అధినేత తొండమనాటి వెంకటేష్ రెడ్డి దంపతులు ఉభయ దారులుగా స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సీతారామ లక్ష్మణులను ఆంజనేయ స్వామిని సర్వాంగ సుందరంగా అలంకరించి ఆలయంలో అత్యంత వైభవంగా ఊంజల సేవ నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాదాలను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో తొండమనాటి వెంకటేష్ రెడ్డి,ఆలయ ధర్మకర్త పులిగోరు ప్రభాకర్ రెడ్డి, టౌన్ బ్యాంక్ మాజీ చైర్మన్ పులిగోరు మురళి రెడ్డి,నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష, రాయలసీమ రంగస్థలం చైర్మన్ గుండాల గోపీనాథ్ స్థానికులు తొండమనాటి భూషణ్ రెడ్డి మురుకంబట్టు చంద్రారెడ్డి బొందు రామచంద్రారెడ్డి గంజి సుధాకర్ రెడ్డి తొండమనాటి సుబ్రహ్మణ్యం రెడ్డి అన్నా రెడ్డి రాజశేఖర్ రెడ్డి జయమ్మ నాగరత్న కేశవరెడ్డి వాసుదేవ రెడ్డి పాల్గొన్నారు.